
ప్రజాశక్తి
శనివారం 20 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రోడ్డు ఆక్రమిత దుకాణాల తొలగింపు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

ముత్తుకూరు బస్టాండ్ కూడలిలో రోడ్డును ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన తోపుడు బండ్లు, దుకాణాలను తొలగించి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 16 డివిజన్ ముత్తుకూరు గేటు ప్రాంతంలో పర్యటించారు. ప్రధాన డ్రెయిన్ కాలువను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న ప్రహరీ గోడను కమిషనర్ గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మురుగునీటి ప్రవాహానికి, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

ఓ వైపు ఆశ..మరోవైపు నిరాశ..!

- 'ఇఫ్కో'లో పరిశ్రమలకు అడ్డంకులు
- 'రిలయన్స్'లో రియల్ ఎస్టేట్‌కు కసరత్తులు
- నిరుద్యోగ యువత ఆగ్రహావేశాలు
- అసెంబ్లీలో గళమెత్తిన ఇద్దరు ఎంఎల్‌ఎలు

రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పేదొకటి...చేసేది మరొకటి.. టిడిపి, కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలు ఏవైనా ఓట్లు, సీట్లు కోసం నాటకొచ్చిన అబద్ధాలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాల నుంచి నెల్లూరు నిరుద్యోగ యువతను మాయమాటలతో మభ్యపెడుతున్నారు. పరిశ్రమలు వస్తాయని, ఉద్యోగాలు, ఉపాధి దక్కుతో ఐదని, చెబుతోన్న మాటలు నీటి మూటలుగానే మారిపోతు న్నాయి.. ముఖ్యమంత్రులు మారుతు కోటలు దాటుతుంటే... ఆచరణ గడపదాటడం లేదు... వందలాది పరిశ్రమలు.. లక్షలాది ఉద్యోగాల గాలంటూ చెప్పు కుం టున్నా పరిశ్రమలు కనిపించడం లేదు.. ఉద్యోగాలు ఊసే లేకుండా పోయింది. ఈ పరిణామాలతో యువత ఆగ్రహంతో ఉంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిం తులున్నా ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తున్నాయి... మరో వైపు రిలయన్స్ సంస్థ 18 సంవత్సరాల క్రితం భూములు తీసుకొని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌కు సన్నాహాలు చేస్తుంది. ఈ పరిణామాలపై అసెంబ్లీలో ఇద్దరు ఎంఎల్‌ఎలు నిలదీశారు. ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా భౌగోళిక స్వరూపం మారిపోయింది...ఒకప్పుడు పరిశ్రమలు, పాడి, పంటలతో కళకళలాడిన నెల్లూరులో ఇప్పుడు శిలాఫలకాలు దర్శనమిస్తున్నాయి. 2004లో మాంబట్టు, మేనకూరు, తడ, శ్రీసిటీ, చింతవరం, కృష్ణపట్నం, రేగడ చెలిక ప్రాంతాల్లో సెజ్‌లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం 50 వేల ఎకరాలు సేకరించారు. ఉమ్మడి జిల్లాలో కేవలం 10 వేల ఎకరాల్లో మాత్రమే పరిశ్రమలు వచ్చాయి. ప్రధాన కేంద్రమైన కృష్ణపట్నం పోర్టులో కొత్త ఉద్యోగాలు రాకపోగా, ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టారు. మొత్తంగా ఈ ప్రాంతంలో కేవలం అతి తక్కువ మంది కార్మికులకు ఉద్యోగం, ఉపాధి దక్కింది. అప్పట్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సెజ్‌లో పేరుతోనూ, చంద్రబాబునాయుడు థర్మల్ ప్రాజెక్టుల పేరుతోనూ, లక్షల్లో ఉద్యోగాలొస్తాయని చెప్పారు. కిసాన్ సెజ్‌లో ఆశించిన స్థాయిలో పరిశ్రమలు రాలేదు. రిలయన్స్ థర్మల్ ప్రాజెక్టులు భూములు తీసుకొని రియల్ ఎస్టేట్ సిద్ధమవుతోంది. ఇప్పుడు రామాయపట్నం పోర్టు పేరుతో హడావుడి చేస్తున్నారు. ఇప్పుడు ఇఫ్కో కిసాన్ సెజ్, రిలయన్స్ థర్మల్ ప్రాజెక్టుపై చర్చసాగుతోంది. ఈ వివాదంలో అసెంబ్లీలో సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. పరిశ్రమలు పెడతారా లేదా అంటూ ప్రశ్నించారు. అధికారపార్టీ ఎంఎల్‌ఎలు మాటలకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

'ఇఫ్కో'లో పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకులు....!

ఇఫ్కో ఎరువుల పరిశ్రమ కోసం 40 సంవత్సరాల క్రితం తీసుకున్న 2,776 ఎకరాల భూమిని, 2007 అప్పటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం కిసాన్‌సెజ్‌కు ఇచ్చింది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మంచి సంకల్పంతో భూములు అప్పగించింది. ప్రస్తుతం 150 ఎకరాల్లో గమేశ, మరో 150 ఎకరాలు కోకో కోలా కంపెనీలు తీసుకున్నాయి. గమేశ తాత్కాలికంగా నిలిచిపోగా, కోకోకోలా ప్రాసెస్‌లో ఉంది. ఇఫ్కో ఇక్కడ మౌళిక వసతులు కోసం రూ.870 కోట్లు కేటాయించినట్టు తెలిసింది. ఇక్కడ దగ్గర్లో దగదర్తి విమానాశ్రయం, రైల్వే స్టేషన్, జాతీయ రహదారి అందుబాటులో ఉండటంతో కిసాన్ సెజ్‌కు మంచి అవకాశాలు న్నాయి. ఇక్కడ పరిశ్రమలు వస్తే కోవూరు, కావలి, నెల్లూరుతోపాటు జిల్లాలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగం, ఉపాధి దొరుకుతోంది. ఇలాంటి సమయంలో ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కొన్ని అడ్డంకులు సృష్టిస్తోందనే విమర్శలొస్తున్నాయి. ఏడాదిన్నర క్రితం ఇక్కడ భూములను 22 ఎ కింద చేర్చారు. మాస్టర్ ప్లాన్ మార్పు చేయాలని అందుకోసం రూ.23 కోట్లు చెల్లించాలనే డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. లేఅవుట్, మార్టిగేజ్, వంటి సమస్యలు కనిపిస్తు న్నాయి. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులున్నా ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు సృష్టించిందనే విమర్శలున్నాయి. ఈ విషయమై శుక్రవారం కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.



అమ్మకానికి రిలయన్స్ థర్మల్ భూములు

'రిలయన్స్'లో రియల్ ఎస్టేట్‌ కు కసరత్తు..!

ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం వద్ద రిలయన్స్ థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం కోసం 2007లో 2700 ఎకరాలు తీసుకున్నారు. అప్పట్లో కేవలం ఎకరా రూ. 7.50 లక్షల చొప్పున తీసుకున్నారు. రూ.20 వేల కోట్లు పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, వేలాది మందికి ఉపాధి దొరుకు తుందని చెప్పడంతో కృష్ణపట్నం రైతులు రెండు పంటలు పండే వ్యవసాయ భూములను రిలయన్స్ కంపెనీకి అప్పగించారు. ఇప్పటికి 18 సంవత్సరాలు పూర్తయినప్పటికీ అక్కడ పరిశ్రమ ఏర్పాటు చేయలేదు. భూముల చుట్టూ ప్రహరీ గోడ కట్టి, గ్రామస్తులను ఎవరినీ వెళ్ళనీయకుండా చూస్తున్నారు. కక్షమందే పంట పొలాలు బీడు భూములుగా మారిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు పెట్టకపోతే మా భూములు మాకివ్వండి అని ప్రాధేయపడినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఇప్పుడు రిలయన్స్ సంస్థ ఈ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి ప్రభుత్వం వద్ద ఫైల్ నడుపుతోంది. రిలయన్స్ పెద్దలు ఉండటంతో ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. ఈవిషయమై సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో తన గళం విప్పారు. తమ ప్రాంతంలో యువతకు ఉద్యోగం, ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి..



భూములు తీసుకున్నారు.. పరిశ్రమలు పెట్టలేదు..?

అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముత్తుకూరు మండలం, కృష్ణపట్నంలో రిలయన్స్ కంపెనీకి 2007లో ఎకరా రూ.7.50 లక్షల చొప్పున 2700 ఎకరాలు తీసుకున్నారని, ఇక్కడ ఎప్పుడు పరిశ్రమలు ఏర్పాటు చేస్తారో చెప్పాలని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లా డారు. 18 ఏళు దాటుతున్నా ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని .అసలు ఆ కంపెనీ పరిశ్రమలు పెట్టగలదా...లేదా చెప్పాలన్నారు. సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండే భూములను రైతులు 18 ఏళ్లుగా బీడుగా పెట్టుకున్నారని గుర్తు చేశారు. కిసాన్ సెజ్‌లో 2600, రిలయన్స్ కోసం తీసుకున్న 2700 ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయి. కృష్ణపట్నం సెజ్ కోసం రైతులకు ఎకరాకు రూ.4 లక్షలు, ప్రభుత్వ భూమికి రూ.లక్ష చెల్లించి 6 వేల ఎకరాలకు పైగా సేకరించారని, అక్కడ పరిశ్రమలు పెట్టలేదన్నారు. దశాబ్దాలుగా వేలాది ఎకరాల భూములు ఖాళీగా మిగిలిపోతున్నాయన్నారు. ఆ భూములు బీడుగా ఉండటంతో రైతు కూలీలకు కూడా ఉపాధి లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఏర్పాటు చేయని భూములను వెనక్కు తీసుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల నెలవారి దాతలు, సొసైటీ సభ్యుల పెద్దల జ్ఞాపకార్థం కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే కొంతమంది యాచకులకు,నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ పెద్దల జ్ఞాపకార్థం పేదలకు ఆహారాన్ని అందించడం మంచి కార్యక్రమన్నారు.

సమ్మెకాలానికి వేతనాలు అందజేయాలి



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్లకు పని అప్పగించే చర్యలు వ్యతిరేకిస్తూ టెండర్ల రద్దు కోసం జూలైలో 15 రోజులపాటు కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో ప్రభుత్వం, జిల్లా అధికారులు కార్మికులకు చేసిన హామీల మేరకు సమ్మెకాలం వేతనాలు అందజేయాలని,60 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం మున్సిపల్ కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిరసన ర్యాలీ కార్పొరేషన్ కార్యాల యం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య ప్రసంగించారు. నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్లకు పని అప్పగించే చర్యలు వ్యతిరేకిస్తూ టెండర్ల రద్దు కోసం జూలైలో 15 రోజులపాటు కార్మికులు సమ్మె నిర్వహించారని,సమ్మె విరమణ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ తో చర్చలు జరిపి వారు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే సమ్మె విరమించడం జరిగిందన్నారు. టెండర్లు రద్దు చేస్తున్నామని సమ్మె కాలం జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చిన తర్వాతనే పోరాటం విరమించడం జరిగిందన్నారు హామీ ఇచ్చి రెండు నెలలు భావస్తున్న కార్మికులకు సమ్మె కాలం జీతం నేటి వరకు చెల్లించకపోవడం దారుణమన్నారు. జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎలా జరగాలని ప్రశ్నించారు. డిఎంఏకు లెటర్లు రాశామని, మరలా వారు కొన్ని ప్రశ్నలు మాకు పంపారని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత ఇస్తామని కాలయాపన చేయడం సరికాదన్నారు. గతంలో 45 రోజుల సమ్మె చేసిన సందర్భంలో హామీ ఇచ్చిన వెంటనే సమ్మె కాలం జీతం ఇచ్చారని అన్నారు. కాలయాపన చేస్తూ వాయిదాలు వేసే పద్ధతి విరమించుకోవాలని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం సమ్మె కాలం జీతం తక్షణమే కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జీవో ఉన్నప్పటికీ చెల్లించడం లేదన్నారు వారి వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ కు వినతి పత్రం యూనియన్ నాయకులు సమర్పించి సమస్యల తీవ్రతను వివరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ మనోజ్ కుమార్,ఎం అశోక్,జి కామాక్షమ్మ, మట్టిపాటి శ్రీనివాసులు,దేశ మూర్తి, సుజాతమ్మ, రాంబాబు మాలకొండయ్య, రాజేంద్ర,బాల మురగన్,షబ్బీర్, సురేంద్ర, పందల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్ల పై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: రీజనల్ డైరెక్టర్ (ఆర్.డి.ఎమ్.ఏ) హరికృష్ణ నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగంతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.డి మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులపై ప్రత్యేక దృష్టి సారించి 100శాతం లక్ష్యాలను సాధించే ందుకు కృషి చేయాలని సూచించారు.నూతనంగా నిర్మించిన అదనపు అంతస్తులు, రెసిడెన్షియల్ నుంచి కమర్షియల్ గా మారిన భవనాలను గుర్తించి పన్నులను పెంచి వసూళ్ల సాధించాలని ఆర్.డి సూచించారు. సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ విభాగం అధికారులు సమద్, శ్రీనివాసులు, సూపర్ ఇంటెండెంట్ చినబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఇఫ్కో సెజ్‌లో పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించండి..?

అసెంబ్లీలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన వేలాది ఎకరాల భూములతో పాటు పోర్టు, నేషనల్ హైవే, రైలు మార్గం లాంటి మౌలిక సదుపాయాలకు కొదవ లేదని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం శాసనసభలో ఆమె మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్టంలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి అభినందనీయమన్నారు. నాడు ఉమ్మడి జిల్లాలో శ్రీసిటీ, విశాఖపట్నం ఐటి, ఫార్మా,



అనంతపురంలో కియా, నెల్లూరు జిల్లాలో గమేశా లాంటి పరిశ్రమలతో పాటు ఆంధ్రుల రాజధాని అమరావతిని ఐటి, ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ కోసం సిఎం చంద్రబాబు నాయుడు చేసిన కృషి భావి తరాలకు ఆదర్శమన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో సెజ్ లో ఉన్న 2 వేల 776 ఎకరాలలో నాడు చంద్రబాబు నాయుడు చొరవతో వచ్చిన విండ్ పవర్ ఫ్యాన్స్ తయారు చేసే గమేశా, కోకాకోలా యూనిట్స్ తప్ప ఇతర పరిశ్రమలు ఏమీ రాలేదని, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పాలనలోనే ఇఫ్కో సెజ్ లో పరిశ్రమలు వస్తాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్థానిక యువత ఆశపడుతుందన్నారు. ఇఫ్కో సెజ్ లో పరిశ్రమల స్థాపన విషయంలో ఉన్న కొన్ని సాంకేతిక సమస్యలను పరిష్కరించి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కోవూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మిక సంస్థలకు కేటాయించాలని ఆమె సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయండి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు 27 వ పొగాకు వేలం కేంద్రం వారు బోర్డులో పొగాకు పంట నియంత్రణ, పొగాకు ప్రత్యామ్నాయ పంటల పై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డ్ 27 వేలం నిర్వహణ అధికారి బి. చంద్ర శేఖర్,సీనియర్ గార్డెన్ ఆఫీసర్ కె రాజ గోపాల్, ఐటీసీ కంపనీ ప్రతినిధి దశరథ, జిపిఐ కంపెనీ ప్రతినిధి వంశీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు



పండించే బ్రెజిల్ , చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉంది. కావున ఈ సంవత్సరం మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియజేశారు.అందువల్ల రైతులు ఎవరూ అధిక ధరలకు బ్యారన్‌లు,పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దు అని తెలిపారు. కార్యక్రమం లో ఎస్‌జిఓ రాజగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం కర్ణాటక మార్కెట్ లో హై గ్రేడ్ పొగాకు 290 రూపాయల మాత్రమే అని లో గ్రేడ్ పొగాకు మార్కెట్ 250 నుండి 230రూపాయలు మాత్రమే అని, అందువల్ల లో గ్రేడ్ పోగాకు దిగుబడి వస్తే రైతులు నష్టపోతారన్నారు.ఐటీసీ కంపెనీ ప్రతినిధి దశరథ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పొగాకు పంటధరలు అంత ఆశాజనకం గా ఉండకపోవచ్చునని,మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు.కార్యక్రమం లో పొగాకు బోర్డు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వేగవంతంగా భూసేకరణ

ప్రజాశక్తి-కందుకూరు:/నెల్లూరు కందుకూరు డివిజన్ గుడ్లూరు మండలం, చేవూరు గ్రామం కొత్త పారిశ్రామిక విప్లవానికి సాక్ష్యంగా మారబోతోంది. ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం వేగవంతంగాభూ సేకరణ చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 15,090 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1,875 ఎకరాల భూసేకరణ పూర్తయి పరిశ్రమల కోసం సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు

ఈ హబ్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసియల్) వంటి ప్రధాన పరిశ్రమల స్థాపనకు సిద్ధమవుతున్నాయి.వీటి ద్వారా ప్రత్యక్షంగా వేలాది ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం గుడ్లూరు మండలానికి మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుందని ఆయన తెలిపారు.భూములు కోల్పోయిన వారికి భరోసాపరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది.సంతప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోందన్నారు.



మోపాడులో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: ప్రాజెక్టు ఎ సెక్టార్ లోని శ్రీనగర్ కాలనీ 2 అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ ఎస్‌కె షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలను శుక్రవారం నిర్వహించారు.కార్యక్రమంలో పురుషులను భాగస్వామ్యం చేసి పోషక విలువలు కలిగిన ఆహారం ఎలా తయారు చేయాలో చెప్పడం చూపించడం, వంటల ప్రదర్శన కూడా జరిపారు. చిరుధాన్యాల వలనకలిగే ఉపయోగం గురించి,ఆకుకూరలు ఉపయోగం గురించి చెప్పితినిపించారు.పురుషులకు అవగాహన ఉంటే మీ పిల్లలను భార్యను అక్క చెల్లెళ్ళు ను జాగ్రత్తగా చూసుకుంటారని అందుకే ప్రభుత్వం మిమ్మల్ని భాగస్వాములు గా చేయడం జరిగిందన్నారు. వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ స్టాఫ్ పుల్లారావు, భారతి ,అంగన్వాడీ కార్యకర్తలు కేశవకుమారి, శ్రీదేవి, శ్రీలక్ష్మి, రమాదేవి, కోటిరత్నం, యాస్మిన్ ,విజయకుమారి పాల్గొన్నారు.

మోపాడులో పోషణ మహా కార్యక్రమం

రాష్ట్రీయ పోషణ మహా ప్రోగ్రాం కందుకూరు 1 సెక్టార్ లో మోపాడు 2 అంగన్వాడీ సెంటర్ లో సీడీపీఓ ఉషారాణి ఆదేశాలు మేరకు సూపవైజర్ యు. ప్రభావతి శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వరల్డ్ విజ న్ మేనేజర్ యేసయ్య పురుషులు ను భాగస్వామ్యం చేసి వారితో పోషకహారం ప్రతిజ్ఞ చేయించి లోపాపోషణ గురుంచి తెలియజేశారు.కార్యక్రమంలో సుభాషిణి. లలిత లక్ష్మి. శ్రీలక్ష్మి తల్లులు పురుషులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి - ఉలవపాడు: ఉలవపాడు సచివాలయం ఒకటి పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం నాడు పోషణ ఆరోగ్య మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోషకాహారాలు వాటి విశిష్టత, నష్టాల గురించి పిల్లల తల్లులు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల నూనెలు , చక్కెర వాటి వలన నష్టాలు గురించి డాక్టర వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మానికల



నాగలక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ స్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు: పొగాకు నారు సాగు చేసే రైతులు బోర్డు వద్దకు వచ్చి తమ పేరును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని 26వ పొగాకు బోర్డు వేలంకేంద్రం నిర్వహణాధికారి ఎం. కిరణ్ చెప్పారు.పొన్నలూరులో సాగు చేస్తున్న పొగనారు మడులను శుక్రవారం అధికారులు పరిశీలించి సూచనలు చేశారు.రిజిస్ట్రేషన్ చేయనివారు పై బోర్డు సిబ్బంది చట్టపరంగా చర్యలను తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో వేల నిర్వహణ అధికారి ఏం.కిరణ్ , ఐ టి సి బయ్యర్ చంద్రారెడ్డి , జిపిఐబయ్యర్ రబ్బానీ , ఫీల్డ్ అసిస్టెంట్స్ సూర్య ప్రకాష్, ప్రత్యూష కమర్షియల్ పొగాకు నర్సరీలను సాగు చేసే రైతులకు పలు సూచనలను చేశారు.



డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రధాన డ్రెయిన్ కాలువల పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మినీ బైపాస్ గోమతి నగర్ ప్రాంతంలోని ప్రధాన డ్రెయిను కాలువను అధికారులతో కలిసి పరిశీలించారు. డ్రెయిన్ కాలువలో మురుగునీరు ప్రవాహానికి అడ్డంకి లేకుండా పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం పై అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలం పరిధిలోని వీరేపల్లి గ్రామంలో మోడల్ ఉన్నత పాఠశాల నందు మట్టి ఆరోగ్య కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి మండల వ్యవసాయ అధికారి డి. విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నేల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వివరించారు. నేల పరీక్షలు చేయించడం వలన ఏ రకమైన పోషకాలు అవసరమైనవో తెలుసుకొని తద్వారా అనవసరమైన ఎరువుల వాడకాన్ని తగ్గిం చుకు కోవచ్చునని తెలియ పరిచారు. కార్యక్రమంలో మోడల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ పి. శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు, ఈ.మంజుల, జె అనిత పాల్గొన్నారు

తాగునీటి పైప్ లైన్ల తనిఖీ

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ ప్రాంతంలో తాగునీటి పైపులైనులను తనిఖీ చేశారు. తాగునీరు డ్రెయిను కాలువలతో కలిసి మురుగునీరు వాసన వస్తుందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు కమిషనర్ స్వయంగా నీటి నాణ్యతను తనిఖీ చేసి సంతప్తిని వెలిబుచ్చారు. తాగునీటి పైప్లైన్ లీకేజీలను తనిఖీ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.


ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సీట్లు అమ్మకం దుర్మార్గం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కు మార్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు: గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్యకళాశాలల్లో సీట్లు అమ్మితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యకళాశాలలను అమ్మేస్తున్నారని, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రయివేటీకరణ అనేది ఆయనకు కొత్త ఏమీ కా దాని ఏపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. కిరణ్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని ఇందిరాభవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ అంశంపై వైసిపి పోరాటం చేయడం హాస్యస్పందంగా ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు అమ్మేందుకు అనుకూలంగా 108 జీఓను తీసుకొచ్చింది వైసిపి కాదా అని ప్రశ్నించారు. ఈ జీఓ పేరుతో 50 శాతం సీట్లు అమ్మాలని చూసిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎన్ఆర్ఐ కోటా అని, మ్యానేజ్మెంట్ కోట అని సీట్లు అమ్మడం దేశంలో ఎక్కడ లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణమే ప్రయివేట్ కాలేజీల ప్రైవేటీకరణ వెంటనే వెనక్కి తీసుకోవాలని, జీఓ 108 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న బిజెపి ఎంఎల్‌ఎ ప్రభుత్వ వైద్యకళాశాలల అభివృద్ధికి అవసరమైన రూ.8 వేల కోట్లు కేంద్రం నుంచి తీసుకురాలేకపోవడం దారుణమన్నారు. ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు.

స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి.



నూతన కమిటీతో నాయకులు

ప్రజాశక్తి-లింగసముద్రం

స్కీం వర్కర్లకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ లో సిఐటియు మండల మహాసభ బి.మార్తమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా స్కీం వర్కర్లైన, అంగన్వాడి,ఆశ మిడ్ డే మీల్స్, తదితర కార్మికులకు, జీతాలు పెంచకుండా వెట్టి చాకిరి చేయిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నా రన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసి నాలుగు లేబర్ కోట్లు విధించి కార్మికులను వీధుల పాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో విఆర్ఎల ఖాళీలు చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వాళ్లకు రావాల్సినటువంటి రాయితీలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు గుడ్లూరు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య, అంగన్వాడీలు, ఎస్కే ఫరీమా,ప్రమీల, సుగుణ,ప్రభావతి,శ్రీదేవి, ఓబులమ్మ,శైలజ,పద్మ కుమారి, ఆశాలు, ఎం శ్రీలక్ష్మి, కె.రమణమ్మ ,లక్ష్మీదేవి, కే శ్రీదేవి, పూర్ణిమ, సిహెచ్ కోటమ్మ, ఎస్‌కె. హజరత్, విఆర్ఎలు దత్త కుమార్, జంగయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సిఐటియు మండల కన్వీనర్ గా మార్తమ్మ

మండల కేంద్రమైన లింగసముద్రంలోని అంబేద్కర్ నగర్ లో జరిగిన సిఐటియు మహాసభలో లింగసముద్రం మండలం సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు.సిఐటియు మండల కన్వీనర్ గా బి.మార్తమ్మ,కో కన్వీనర్ గా ఎస్.కె ఆలీషా ఏకగ్రీవంగా అదేవిధంగా 19 మందితో కమిటీని మండల కమిటీని కూడా మహాసభలో ఎన్నుకున్నారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి సందేహాలు, ఫిర్యాదులు, తదితర అంశాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని కమిషనర్ నందన్ తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పలు అంశాలపై 22 మంది పౌరులకు ఓపెన్ ఫోరం కార్యక్రమం పై అవగాహన కల్పించామని కమిషనర్ తెలిపారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కట్టా సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం ఏపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నెల్లూరు 2 డిపో 13 వ మహాసభ జెట్టి శేషారెడ్డి మెమోరియల్ బస్టు లో నిర్వహించారు. మహాసభ ప్రారంభోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు నందాల రాజశేఖర్ చేశారు. మహాసభలో ప్రారంభ ఉపన్యాసం ముఖ్యఅతిథి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కట్టా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని.. అందుకు ఉదాహరణం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించి బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా చేసేయాన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సు పేరుతో ప్రైవేటీకరణ వైపు ప్రభుత్వాలు తీసుకువెళుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. డిపో కార్యదర్శి కే చంద్రయ్య మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టగా హాజరైన ప్రతినిధులు చర్చల్లో పాల్గొని, నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. సిటియు రూరల్ నాయకులు కెవి. శివాజీ మహాసభ నిర్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరించి హక్కులపై దాడి చేస్తున్నాయని అందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 21 మందితో నూతన కమిటీ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖయ్యాం, అధ్యక్షులుగా జి శ్రీనివాసులు, కార్యదర్శిగా కే చంద్రయ్య ప్రచార కార్యదర్శిగా కే రవీంద్ర, కోశాధికారిగా సిహెచ్ పెంచలయ్య కమిటీ మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కృష్ణారావు, జోనల్ కార్యదర్శి షేక్ ఖాజావలి, జోనల్ నాయకులు ఎం.నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఏ కృష్ణయ్య మహిళా నాయకురాలు వి.భారతి టు డిపో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఉదయగిరి : శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకల్లో సందర్భంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు మన ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. మన ఫౌండేషన్ అధినేత మాజీ ఎంపిపి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఆయన నిండు ఆయురారోగ్యాలతో అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ఆశిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాజుల రంతజాని, బాబు అంకయ్య జ్యోతి మట్ట లక్ష్మయ్య ప్రసాద్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-దగదర్తి : మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో దగదర్తి జెడ్‌పి హైస్కూల్లో క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఎం.భాస్కర్, జి.విజయ రత్నంలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సిహెచ్.వెంకట మారుతి, మండల కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసులు, మండలంలోని ఉన్నత పాఠశాలల పిడి, పిఇటిలు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'డిబిఎస్'లో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలి డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో మోటివేషన్ స్పీకర్ వ్యాస చంద్రశేఖర్ వాల్మీకి శుక్రవారం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ఏ విధంగా వ్యవహరించాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాస చంద్రశేఖర్ వాల్మీకి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి అంటే మీరు ఒక పనిని నిర్వహించేటప్పుడు మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా ఉండేలా నిర్దిష్ట నైపుణ్యాలను మెరుగుపరిచే ఈ ప్రక్రియను విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో మంచి కెరీర్ దిశగా అడుగులు వేయగలరని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి రావు, కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, డిప్లొమా ప్రిన్సిపాల్ ఆర్.రమణయ్య, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి స్త్రీశక్తి కీలకం

ప్రజాశక్తి-కావలి : కావలి రాజీవ్ నగర్ పి.హెచ్.సి. ఆధ్వర్యంలో డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సహకారంతో శుక్రవారం "స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్" జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రజిత మాట్లాడారు. కార్యక్రమంలో రాజీవ్ నగర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ సునీత చౌదరి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ, ఎసిడియస్ సిడిపిఒ సౌజన్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తారారెడ్డి, లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సభ్యుడు ముదిగంట్ల మాలకొండారెడ్డి, పి.హెచ్.సి కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎసిడియస్ సూపర్‌వైజర్ సుభాషిణి, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందని టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్వస్థ నారి సశక్త పరివార్ అభియాన్‌ను శుక్రవారం సదిపాలెం -3 పరిధిలోని చెంచులక్ష్మీపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో నాగులవరం వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు లక్కాకుల మాధవరావు, వాయల సుధ, టిడిపి సీనియర్ నాయకులు పులి వెంకట స్వామి, గనిపినేని.నాగరాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సజీమున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడు అప్పగింత

ప్రజాశక్తి-నెల్లూరు : తప్పిపోయిన 12 సంవత్సరాల బాలుడిని గంటల వ్యవధిలో క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు పోలీసు యంత్రాంగం చేర్చింది. శుక్రవారం శాంతినగర్ వద్ద ఏడుస్తూ సైకిల్ తోసుకుంటూ ఉన్న 12 సంవత్సరాల బాలుడిని స్థానికులు గమనించి, దర్గామిట్ట స్టేషన్ కు తీసుకెళ్లారు. ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసిన నెల్లూరు టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, టీటీ మొబైల్ పోర్టల్ సహాయంతో దర్గామిట్ట, చిన్నబజార్ పరిధిలో శోధించి, బాలుడు కోటమిట్టకు చెందినవాడని గుర్తించారు. తప్పిపోయిన బాలుడిని పోలీసుల వద్ద ఉన్నట్లు తెలుసుకున్న తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

మహిమలూరులో పోషకాహార ప్రదర్శన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరులో రాష్ట్రీయపోషణ మాస కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోషకాహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ సునీత మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలను అన్ని సచివాలయాలు, పంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించినట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు శ్రీదేవి, కస్తూరి, అంగన్‌వాడీలున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై పరిశీలన

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : మండలంలోని మహిమలూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న రైతు ఇదగని శ్రీనివాసులు ఏ గ్రేడ్ మిరాకిల్ రైజ్డ్ బెడ్, ఏటీయం మోడల్‌ను అధ్యయనం చేసేందుకు మండల వ్యవసాయాధికారి కె కిషోర్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ అడిషనల్ డిపియం మునిరత్నం, రైతు సుధాకర్ రెడ్డి, వివిఎ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో భాజానాయక్ రసూల్ 252వ గంధ మహోత్సవం దర్గా ఇఇ. షేక్ మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎనికెబిఐ ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో గంధ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి షేక్ షబ్బీర్ భాషా, షకీల్ అహ్మద్, ఆబిద్, టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఈ-పాస్ యంత్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు డివిజన్ పరిధిలోని రేషన్ షాపు డీలర్లకు కొత్త ఈ-పాస్ యంత్రాలను శుక్రవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయం ప్రాంగణంలో ఆర్‌డిఒ పావని ప్రారంభించారు. కొత్త టెక్నాలజీతో ప్రవేశపెట్టిన ఈ - పాస్ యంత్రాలను అందించినట్లు సిద్ధమైందన్నారు. అందులో భాగంగా వచ్చిన రేషన్ షాపు డీలర్లకు ఈ మిషన్లను అందజేశారు.

సమగ్ర విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ గుడినవర పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారద పాల్గొన్నారు.

జీతాలను పెంచాలని విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి-విడవలూరు : గ్రామ రెవెన్యూ సహాయకుల జీతభత్యాలు పెంచాలని శుక్రవారం విడవలూరు తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మపేరుతో ఒక మొక్క నాటండి..

ప్రజాశక్తి-కావలి : కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన "ఏక్ పేడ్ మాకె నామ్" కార్యక్రమం శుక్రవారం స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిలి కుమార్, పరిపాలనాధికారి రామకృష్ణ, డాక్టర్ మధుకర్, కళాశాల కళాశాల చైర్మన్ డి.విద్యాధర కుమార్ రెడ్డి, అరవింద్ డైరెక్టర్ డాక్టర్ ప్రవుదయరెడ్డి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి.విభిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ షబ్బీర్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెన్నానది ప్రాంతంలో రివిట్మెంట్ వాల్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

54వ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ పెన్నానదికి రివిట్మెంట్ వాల్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పెన్నానదీ ప్రాంతంలో రివిట్మెంట్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలను రక్షణ కల్పించాలంటూ భగత్ సింగ్ కాలనీ ప్రజలతో కలిసి రామలింగాపురం వద్ద గల జలవనరుల శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వరావు మాట్లాడుతూ రివిట్మెంట్ వాల్ నిర్మాణం ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయక పోవడం శోచనీయమన్నారు. వర్షాకాలంలో వానలు కురిసిన సమయంలో, తుపాన్ కారణంగా ఎగువ ప్రాంతాలల్లో కురిసిన భారీ వర్షాల వల్ల వరద నీరు సోమశిల ప్రాజెక్టు సామర్థ్యానికి మించి చేరుతున్న సమయంలో పెన్నానదికీ నీరు ఇరిగేషన్ శాఖ అధికారులు వదలిపెట్టడం వల్ల లోతట్టు ప్రాంతాలన్ని నీరు చుట్టుముట్టడం వల్ల ఆస్తినష్టం ప్రతేడాది వాటిల్లుతుందన్నారు. ఈ ఆస్తి నష్టాన్ని, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పెన్నా నదికీ రివిట్మెంట్ వాల్ నిర్మాణం అవసరమైన చర్యలు గత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ గోడ నిర్మాణానికి కాంట్రాక్టర్ భగత్ సింగ్ కాలనీకి సమీపంలో లోతైన గుంతలు తీయడం, ఆ గుంతల్లో నీరు నిలిచిపోవడం కారణంగా ప్రమాదవశాత్తు ఆ గుంతల్లో పడ్డ బిడ్డలను కాపాడుకొనేందుకు సాహసించిన ఇద్దరు తల్లులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ఘటన చోటు చేసుకొని ఏడాది పూర్తి కావస్తున్నా ఆ గుంతలను పూడ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా, రివిట్మెంట్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయకపోయిన ప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. క్రమక్రమంగా ఈ నీటి ప్రవాహం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందో.. అప్పులు చేసి నిర్మించుకున్న ఇళ్లు ఎక్కడ కూలి పోతాయో అని రాత్రి నిద్రిస్తున్న సమయంలో నీటి ప్రవాహం ఎక్కువైతే తమ కుటుంబ సభ్యుల ప్రాణాలకు రక్షణ కరువై పోతుందో అన్న భయంతో ఈ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలో పెన్నానదికీ రివిట్మెంట్ గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జలవనరుల శాఖ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గుంతలుండే ప్రాంతంలో సెక్యూరిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రివిట్మెంట్ వాల్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మూలం ప్రసాద్, ఆర్. శ్రీనివాసులు, జాఫర్, ప్రసాద్, ఖాజా, మస్తాన్, సాయి వహీదా, సమీవుల్లా, అల్లా భక్షు, ఖాదర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న స్థానికులు

ఇసుక మాఫియాను అరికట్టండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా జరుగుతుందని దానిని అరికట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయం వద్దకు చేరుకుని ఆర్‌డిఒ పావనికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు నాయకులు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. చనిపోయిన వారికి ఒక్కొక్కరికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రెండు రోజుల క్రితం నెల్లూరు - ముంబై జాతీయ రహదారి సంగం మండలం పెరమన దగ్గర రోడ్డు ప్రమాదం సన్నివేశం చూస్తే హృదయం ద్రవించి పోతుందని, వీటికి ప్రధాన కారణం సంగం ఇసుక రీచ్ వద్ద ఇష్టానుసారంగా ఒక క్రమ పద్ధతి లేకుండా నిత్యం టిప్పర్లు అధిక లోడుతో రవాణా జరుగుతుండడమే అని పేర్కొన్నారు. అధికారులు పర్యవేక్షణ లేదు కాబట్టి వాళ్ళు ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు ఇసుక మాఫియాను అరికట్టాలని కోరారు. ఈ మేరకు ఆయన పలు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారిని నాలుగు రోడ్లుగా విస్తరించి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమంగా అధిక లోడుతో నడుపుతున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలన్నారు. వాహనాల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి కారుకులైన వారిని జిల్లా అధికారులతో సమగ్ర విచారణ జరిపి కంటి తుడుపు చర్యలు కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. హైవేకు దగ్గరగా ఉన్న మద్యం షాపులను వెంటనే తొలగించాలని, పట్టణంలో మద్యం షాపులు సమయం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, షేక్.సంధాని, జిలాని, పి.కృష్ణ మోహన్, ఎస్.పద్మ, కె.లక్ష్మమ్మ, పి.సుమతి, రమణయ్య, రసూల్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు



భానురాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నేత భానురాజుకు నివాళులు

ప్రజాశక్తి-వెంకటాచలం

సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కార్యదర్శి తీపి భానురాజు 11వ వర్ధంతి సభను వెంకటాచలం మండలం తిక్కవరపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ వర్ధంతి సభలో బానురాజు చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏరియా బాధ్యులు గోగుల శ్రీనివాసులు, తలారి దేవదానం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిపి బానురాజు విద్యార్థి నాయకుడిగానూ, పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్యలతో కలిసి నెల్లూరు జిల్లా ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించారు. ముఖ్యంగా నెల్లూరు తాలూకాలోని అనేక గ్రామాల్లో పేదలకు అండగా నిలబడి పేదలకు భూమి ఉండాలని, భూ పోరాటాలు నిర్వహించి భూముల పంచిన ఘనత టిపి భానురాజుది అని కొనియాడారు. జిల్లాలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగిన అండగా నిలబడి వారికి న్యాయం జరిగేంత వరకు ఉండేవారని, అదేవిధంగా భానురాజుకి విడదయ రాన్ని అనుబంధం ఉన్నదని ఈ గ్రామంలో చలిక భూములను పేదలకు పంచి హక్కు కల్పించారన్నారు. అదే విధంగా జిల్లాలో జక్కా వెంకయ్య తర్వాత జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి జిల్లా ఉద్యమానికి కూడా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండాల ఇరగాలయ్య, ఓడూరు వెంకట్ కృష్ణయ్య, పొట్టేపాలెం సుధాకర్, మాస వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య, తుమ్మతాటి వెంకయ్య, ఎస్కే చాంద్‌భాషా, కొమ్మి రామానాయుడు, నరేష్, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

బిడ్డతోసహా వివాహిత ఆత్మహత్యాయత్నం



ప్రజాశక్తి-కావలి : వైకుంఠపురంలో భర్త తనను మోసం చేశాడని బాధతో యాటగిరి దుర్గమ్మ తన 3 ఏళ్ళ బిడ్డ ముత్యాలమ్మతో సహా చనిపోవాలని వైకుంఠపురంలో ఉన్న బావిలో దూకిన ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో వారు హుటాహుటిన వచ్చిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి, తల్లీ బిడ్డలను ప్రాణాలతో కాపాడి, బయటకు తీశారు. కావలి చెరువు కట్టసంగంకు చెందిన యాటగిరి శ్రీనుతో బద్వేలుకు చెందిన తనకు పెళ్లి జరిగిందని, అతనితో కావలికి కాపురానికి వచ్చి, బిడ్డను కన్న తర్వాత, భర్త తనను పట్టించుకోకుండా, మోసం చేశాడని, భరించలేక తాను బిడ్డతో సహా చచ్చి పోవాలని బావిలో దూకానని బాధితురాలు తెలియజేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంలో దగాపడుతున్న రైతు

ప్రజాశక్తి-కొడవలూరు

దేశానికి వెన్నుముక రైతు అని, అలాంటి రైతును దగా చేస్తుంటే ప్రశ్నించే ధైర్యం మీకు లేదా అని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే బాధ్యత మీది కదా అని కూటమి ప్రభుత్వంలోని మంత్రులను ఎంఎల్‌ఎలను సిపిఎం సీనియర్ నాయకుడు గోనె దయాకర్ ప్రశ్నించారు. ఆయన శుక్రవారం నార్త్ రాజుపాలెంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో నెల్లూరులో దళారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కకుండా రైతున్నాను దగా చేస్తుంటే రైతుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడే గళం ఒక్కటి కూడా వినిపించడం లేదన్నారు. జిల్లాలో సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సోమిరెడ్డి గతంలో రైతుల పక్షాన పోరాటాలు చేశారని ఇప్పుడు అధికార పార్టీలో ఉంటూ మౌనంగా ఉండటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఈ సీజన్‌కు లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చారని గత 20 రోజుల నుండి వరి కోతలు మొదలయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి రూ.2200 గిట్టుబాటు ధర నిర్ణయించిందని కానీ ఈ సీజన్లో ధాన్యానికి రూ.17500లతో మొదలై నేడు రూ.15500లకు ధాన్యం ధర పడిపోయిందన్నారు. రైతుకు దిగుబడి తగ్గిందని అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతు సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడే ధైర్యం కోవూరు శాసనసభ్యులకు లేదా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో రైతులకు కాలువలు తవ్వించామని సాగునీరు అందించామని చెప్పుకుంటున్న శాసనసభ్యులు రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో విఫలమైనారన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేయడంలో రాజుపాలెం ప్రధాన కేంద్రంగా ఉందన్నారు. ఎక్కడ దాదాపు 25 బ్రోకర్ ఆఫీసులు ద్వారా ఇతర రాష్ట్రాలకు జిల్లాలకు దాన్యం ఎగుమతి జరుగుతుందన్నారు. మార్కెటింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్‌లకు ధాన్యం కొనుగోలుపై పర్యవేక్షణ లేదన్నారు. జిల్లాలో మిల్లర్లు వ్యాపారస్తులు సిండికేట్ అయి రైతుకు గిట్టుబాటు ధర దక్కకుండా వారు నిర్ణయించిన రేటు రైతుకు దక్కుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి కూడా అధిక రేటుకి అమ్మలేకపోతున్నట్లు కొంతమంది వ్యాపారులు తెలిపారన్నారు. రైతు గిట్టుబాటు ధరపై స్పందించాల్సిన ప్రతి పక్షం కూడా ఈనాడు షోకాల్డ్ ప్రెస్‌మీట్‌లకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో ఈనాడు యూరియా కొరత ఏర్పడిందన్నారు. యురియా విషయంపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం మీద రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద చెప్పుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహులు, సిపిఎం నాయకులు దేవదానం శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోనె దయాకర్



ఎంఎల్‌ఎ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టిడిపి నేతలు

అభివృద్ధి ప్రదాత 'కాకర్ల'

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి అభివృద్ధి ప్రదాత, పేదల పాలిట పెన్నిధి ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలను కలిగిరి పార్టీ కార్యాలయంలో శుక్రవారం కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి ప్రదాత కాకర్ల సురేష్ మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భాస్యం నరసింహానాయుడు, డైరెక్టర్ శ్రీనివాస్ నాయుడు, చేరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సిహెచ్ తాతయ్య, కాకు మహేష్, బొల్లినేని వ రామారావు, మాదాల శ్రీనివాసులు, స్వర్ణ కొండయ్య, కోపోలు కొండలరావు, ఎర్రగుంట రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పిపి కిట్లు పంపిణీ


ప్రజాశక్తి-కావలి

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పారిశుధ్య కార్మికులందరికీ పి.పి. కిట్లు పంపిణీ చేశారు. నలంద స్కూలు విద్యార్థులకు స్వచ్ఛతపై అపగాహన, ప్రతిజ్ఞ, కావలి పురపాలక సంఘ అమృత పార్కు పారిశుధ్య సిబ్బంది, ఎన్‌జిఒల సహకారంతో పార్కును శుభ్రపరిచారు. కావలి పురపాలక సంఘం సిబ్బందితో కావలి పురపాలక సంఘం కమిషనరు జి.శ్రావణ్ కుమార్ స్వచ్ఛతపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తుందని, జులైలో జరిగిన సమ్మె కాలం జీతం ఇవ్వాల్సి ఉందని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.7లక్షలు, మట్టి ఖర్చులు రూ.20వేలు, వయస్సు పేరుతో తొలగించిన కార్మికుల కుటుంబాలలో ఒకరిని పనిలో నియమించాల్సి ఉందన్నారు. డైలీ కార్మికులకు తక్కువ జీతాలు ఇస్తున్నారని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి జి.ప్రవీణ్ కుమార్, యూనియన్ అధ్యక్షులు జె.బాబు కార్యదర్శి, వై.క్రాంతికుమార్, నాయకులు తురకా శీనయ్య, పాముల సీనయ్య, ఒంగోలు రమేష్, శివకోటయ్య, దేవరపల్లి సీనయ్య, మహిళా నాయకులు పి.జ్యోతి, పి.అనిత, సునీత, అలేఖ్య, నారాయణమ్మ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

స్కూల్లో జెడ్‌పి చైర్మన్ తనిఖీ



ప్రజాశక్తి-కావలి : జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కావలి పట్టణం ముసునూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తలకు సంబంధించి వచ్చిన కథనాలకు సంబంధించి కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖాధికారి, మండల ఇంజనీరు వారిని సంయుక్తంగా తనిఖీ చేసి రిపోర్టును సమర్పించాలని సూచించారు. తదనుగుణంగా, మండల స్థాయి అధికారులు తనిఖీ చేసి బాలికల టాయిలెట్స్ సరిపోనందున విద్యార్థినులు ఎక్కువ సేపు వేచి ఉండవలసి వస్తోందని తెలియజేస్తూ, బాలికల కోసం ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటు చేయడానికి, నీటి సదుపాయం కోసం ఎస్టిమేట్స్ తయారు చేసి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి సంబంధిత అధికారులకు అందజేశారు. కావున, ఈ విషయమై జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘ నిధులతో బాలికల కోసం ప్రత్యేక టాయిలెట్స్ ఏర్పాటుకు, బాలుర టాయిలెట్స్ మరమ్మతులు చేయడానికి రూ.3.30 లక్షలు మంజూరు చేశారు. ఈ పనిని నాణ్యతతో త్వరితగతిన నెల రోజుల లోపు పూర్తి చేసి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించవలసినదిగా మండల ఇంజనీరు అధికారికి సూచించారు.

ఎంఎల్‌ఎ సురేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన అంబరాన్ని అంటాయి. అందరూ భాగంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల నాయకత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చి, భారీ కేక్‌ను ముఖ్యఅతిథి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్యకట్ చేసి నేతలు కేకును ఒకరికొకరు తినిపించుకొని స్వీట్లు పంచి పెటి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ, ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అని నినాదాలతో బస్టాండ్ సెంటర్ హోరెత్తించారు. అనంతరం ఎఆర్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల హృదయాలను గెలిచిన నేత ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అన్నారు. ప్రజాసేవకుడిగా ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ సేవే పరమావిగా, పనిచేస్తున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తల తూగాలని మరెన్నో ఉన్నతి పదవులు అలంకరించాలని దేవుని ప్రార్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, బొజ్జ నరసింహులు, సొసైటీ చైర్మన్ గడ్డం వెంకటేశ్వర్లు, సీతారాంపురం మాజీ జెడ్‌పిటిసి కలివెళ్ల జ్యోతి, నల్లిపోగు రాజా ఓబుల్ రెడ్డి, నల్లిపోగు నరసింహ, జాఫర్, మొహిదీన్, బొజ్జ శ్రీనివాసులు, ఏడుకొండలు, షర్ఫుద్దీన్, రావులపల్లి వెంకట నరసయ్య, నాగయ్య, ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య, ఎల్‌ఐసి కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గాజులు బాబు, మట్ల లక్ష్మయ్య, సంధాని, పెండ్యాల మాధవ, కాంసా కేశవ నారాయణ, ఆవల మధు, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, రామ్మోహన్ శివకృష్ణ, కేసయ్య, జనసేన నాయకులు అల్లూరి రవీంద్ర, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, మన్నేటి శ్రీనివాసులురెడ్డి, శ్రీహరి, సందాని, జల్సా యాదవ్, హరీష్, రామ్మోహన్, శివ, అంకయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైద్యకళాశాలలకు పిపిపి నోటిఫికేషన్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ వైద్య కళాశాలలకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, ఆరోగ్య సంరక్షణ , వైద్య విద్యను పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉండేలా చూడాలని ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం అందజేసింది. కొత్తగా మంజూరు చేసిన 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం కింద ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని మీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజా ఆరోగ్య వేదిక వ్యతిరేకిస్తుందన్నారు.